# జాతకం

## కన్నవారిపై ప్రేమ తగ్గుతోంది... ఏంచేయాలి?!

పేరు: డి. శ్రీధర్ రావు, పుట్టినతేది: 27-08-1981, పుట్టిన సమయం: రాత్రి 10.30, పుట్టిన ఊరు: శ్రీకాకుళం

ప్రశ్న: ఇంతవరకు వివాహం కాలేదు. ఎప్పుడు జరుగుతుంది? నీకు ఆసలు వివాహం అవుతుందా?

– శ్రీధర్, శ్రీకాకుళం

2012-2015 మధ్య శుక్రదశలో రాహు అంతర్ధశ. అది వివాహ కాలం.

పరిహారాలు:

1. ప్రతి శనివారం దేవాలయ సందర్శన (ఏదైనా పర్వాలేదు) 19 వారాలు
2. శని, గురు, శుక్ర, రాహు జపం
3. 'పశ్చిమ ముఖం' మీకు సరిపడదు అది వదిలేయండి. తూర్పు మంచిది
4. 'పుష్యరాగం' కెరెట్ ధరించండి కుడిచేతి చూపుడు వేలుకి
5. 'వివాహసిద్ధికి' క్రితం సంచికలలో ఇచ్చిన శ్లోకం నిత్యం పఠించండి
6. మీకు తప్పక వివాహయోగం ఉంది.

★★★

పేరు: యం.జె.వి. నరేంద్ర, ఇంటికి పెద్దవాన్ని పుట్టిన తేది: 9/10-07-1971, రాత్రి. 1-21 విజయవాడలో జన్మించాను. ప్రస్తుతం విదేశాల్లో ఉంటున్నాను. అత్తమామల వారి ఫ్యామిలీకి మొగ్గు చూపుతున్నాను. సొంత వారిపై ప్రేమలు తగ్గినవి. అమ్మనాన్న, తమ్ము ళ్ళు ప్రస్తుతం విదేశాలలో వున్నారు. ఇండి యాలో జనవరిలో రావాలని ఉన్నది. వద్దు అని అమ్మనాన్నల సలాహా నుంచి పరిష్కార మార్గం తెలపండి.

– నరేంద్ర, సూర్యపేట

మీరు వ్రాసినట్లుగా వ్రాయబడిన ఈ ఉత్తరం (మీరు వున్నది విదేశాలలో కదా?) బట్టి మీకు సూచించగల పరిష్కార మార్గాలు మీరు పర్స నల్ జాతకం చూపించుకోవటం ముఖ్యం. ఇంకా నడుస్తున్న దశలకి **పరిష్కారాలు:**

1. ప్రతి శనివారం దేవాలయ సందర్శన (అది చర్చి అయినా పర్వాలేదు. ఎందుకంటే విదేశాలలో మీరున్న పరిసరాలలో దేవాల యాలు తక్కువగా వున్నట్లుయితే... ఏదో ఒక చోటికి వెళ్ళాలిగా!)
2. కెంపు, పుష్యరాగం ధరించాలి
3. పడమర ముఖం పనికి రాదు
4. మీరు ఇండియా వచ్చినా ఈ సమయంలో పర్వాలేదు
5. మీ అమ్మనాన్నలు చెప్పినట్లుగా వినేట్లు సలహాలు పాటించండి. మీ కుటుంబం అందరిలో సఖ్యత తప్పక పెరుగుతుంది.
6. 'నీలం' వుంటే తీసెయ్యండి. తూర్పు మంచిది.

★★★

పేరు: ఆవుల సురేష్‌బాబు, పుట్టిన తేది: 04-05-1976, పుట్టిన సమయం: అర్ధ రాత్రి 1-30 నుండి 2-00 గంటల లోపు పుట్టిన ఊరు: ఒంగోలు (ఒంగోలు మండలం)

ప్రశ్న: భవిష్యత్తు ఎలా ఉంటుంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ రంగంలో అభి వృద్ధి ఉంటుంది. ప్రస్తుతం ప్రైవేట్ ఇంజనీ రింగ్ కాలేజీలో లైబ్రరీలో ఉద్యోగం చేస్తున్నా ను. (పది సంవత్సరాల నుండి అదే కాలేజీలో పని చేస్తున్నాను) భవిష్యత్తులో కూడా ఇదే ఉద్యోగంలో ఉంటానా? లేదా ఏదైనా మంచి ఉద్యోగం లభిస్తుందా తెలుపగలరు?

– సురేష్‌బాబు, ఒంగోలు

మీకు 2012-2015 మధ్య నుంచి మార్పు కనబడుతున్నది, అలాగే వృత్తిలో చక్కని ఎదుగుదల అప్పుడు ఉంది. పరిష్కారాలు:

1. 'పచ్చ', 'నీలం' కలిపి కుడిచేతి మధ్యవ్రేలుకి ధరించండి రెండు కెరెట్స్
2. శుక్రవారం (20 వారాలు) అమ్మవారి దేవాలయం సందర్శన
3. ఆగ్నేయ (దక్షిణాగ్నేయం) పనికిరాదు
4. 'శ్రీరాజమాత గ్యై నమంః' (1108 సార్లు) పఠించండి
5. ఉత్తరం, పడమర ముఖాలు బాగా కలిసి వస్తాయి.
6. పింక్, డైమండ్ పనికి రాదు.

★★★

పేరు: యం. రామ్‌మోహన్‌రావు, పుట్టిన తేది: 27-06-1986, పుట్టిన సమయం: ఉ॥ 4-32 ని॥లు, పుట్టిన ఊరు: హైదరాబాదు, విద్యానగర్

ప్రశ్న: నేను ఇంజనీరింగ్ చదివాను. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగం లేదు. అన్ని ప్రయత్నాలు వృధా అవుతున్నాయి. జీవితంలో ఎప్పుడు స్థిరపడతాను పరిష్కారం తెలియజేయండి.

(గమనిక: నా ఎడమ కంటిలో పుట్టుమచ్చ ఉంది అది దురదృష్టం లేదా దాని ప్రభావం)

2009 మంచి మీకు నడుస్తున్న సమయం కొంత ఇబ్బందికరంగా ఉంది. ఏదీ పెద్దగా కలిసి రాదు ఆందోళన కంగా ఉంది. ఫిబ్రవరి నుండి కొంత ఆశాజనకంగా ఉంది. వృత్తి పరంగా కానీ 2014-17 మధ్య మీకు తగిన ఉద్యోగం, జీవితంలో మంచి మార్పు ఉన్నా యి. ఈ లోగా ఏదో ఒక దానిలో చేరినా నిల కడ ఉండదు. అయినా పరిహారాలు పాటిస్తే చాలావరకు వాటిని ఇబ్బందుల్ని మీరు అధిగ మించిగలరు. 'పడమర ముఖం' గల ఇంటిలో మీరు ఉండటం వల్ల కొన్ని ఇబ్బందులున్నా యి. ఆ ఇబ్బందులకు ఇవీ పరిహారాలు.

పరిహారాలు:

1. నీలం కుడిచేతి మధ్య వ్రేలుకి ఒక కెరెట్ పైన (శనివారం ఉదయం) 6,7 మధ్య
2. 'పచ్చ' కుడిచేతి చిటికెన వ్రేలుకి 1 కెరెట్ పైన (బుధవారం ఉదయం) 6 గంటల నుండి 7 గంటల మధ్య ధరించాలి.
3. ప్రతి శనివారం నవగ్రహ దేవాలయం 19 వారాలు వెళ్ళాలి
4. శనికి తైలాభిషేకం వీలైనన్ని సార్లు (శని త్రయోదశి నాడు) ఈ క్రింది మంత్రం నిత్యం పఠించండి.

'సమంతో సుమంతో
శ్రీ కార్త
వీర్యర్జు నాయిన మః'



డా. ఉప్పుగంటి పద్మరాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : .......................

పుట్టిన వూరు (మండలం) : ..............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com